రాయికల్ పట్టణ అభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

రాయికల్: రాయికల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం రాయికల్‌లో చిరువ్యాపారులకు రూ.10 లక్షల చెక్కులు, 24 మహిళ సంఘాలకు రూ.2.20 కోట్ల చెక్కులు, పారిశుధ్య కార్మికులకు దుస్తులు, సేఫ్టీ కిట్స్ పంపిణీ చేశారు. బల్దియాలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతులకు రుణమాఫీ దశల వారిగా అందజేస్తున్నారని, అలాగే సీఎం సహకారంతో బల్దియాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఇటిక్యాలలో పల్లెదవాఖానాను మంజూరు చేశామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, వైస్ చైర్మన్ రమాదేవి, కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, తహసీల్దార్ ఖయ్యూం, కౌన్సిలర్లు మ్యాకల కాంతారావు, అనురాధ, సువర్ణ, అన్వరిబేగం పాల్గొన్నారు.

కౌన్సిలర్ల వినతి

పట్టణంలో టీయూఎఫ్ఐడీసీ నిధుల నుంచి రూ.25 కోట్లు మంజూరు కాగా, పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు మంజూరు చేయాలని మంగళవారం బీఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు.



రాయికల్‌లో పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

క్లుప్తంగా

పట్టణంలో ప్రజాపాలన విజయోత్సవాలు



ర్యాలీలో చైర్‌పర్సన్ లావణ్య, అధికారులు

కోరుట్ల: పట్టణంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో చెత్తను తొలగించి ముగ్గులు వేశారు, పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.స్వయం సహాయక సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు.ఉత్తమ పారిశుధ్య కార్మికులకు అవార్డులు ప్రదానం చేశారు. పారిశుధ్య కార్మికులకు సేఫ్టీ కిట్స్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, కమిషనర్ బట్టు తిరుపతి, కౌన్సిలర్లు, అధికారులు, మున్సిపల్ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



ప్రభుత్వ విప్‌కు వినతిపత్రం అందిస్తున్న యూటీఎఫ్ నాయకులు

జగిత్యాల: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్యామ్‌సుందర్, అంబటి భూమేశ్వర్ మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉద్యోగుల పట్ల శాపంగా మారిన నూతన పెన్షన్ విధానంను రద్దు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

జర్నలిజం విద్యార్థినుల పోలీస్ స్టేషన్ సందర్శన



పోలీస్‌స్టేషన్‌లో విద్యార్థినులు

జగిత్యాలక్రైం: జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్నలిజం సర్టిఫికెట్ కోర్సు విద్యార్థినులు మంగళవారం జగిత్యాల రూరల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని పోలీసుల పనితీరును విధి విధానాలను నిబంధనలు తెలుసుకున్నారు. జర్నలిజం కోర్సు ఇన్‌చార్జి ఖాన్‌జియా ఆధ్వర్యంలో ఉర్దూ, తెలుగు, ఆంగ్ల మాధ్యమాలకు చెందిన 25 మంది విద్యార్థినులు సందర్శించారు. పాల్గొన్నారు. కార్యక్రమంలో లెక్చరర్లు యాస్మిన్ సుల్తానా, సునీత పాల్గొన్నారు.

రూ.6 కోట్ల బకాయిలు ఇప్పించాలని వినతి

మెట్‌పల్లి: తమకు రావాల్సిన రూ.6 కోట్ల బకాయిల మంజూరుకు చొరవ తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కాంట్రాక్టర్లు మంగళవారం పట్టణంలో పీసీసీ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావును కలిసి విజ్ఞప్తి చేశారు. పూర్తి చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని ఆయనకు వివరించారు. బకాయిలు రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి వాటిని మంజూరు చేయించాలని కోరారు.

ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

జగిత్యాల: నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అంగడికుమార్ అన్నారు. మంగళవారం పలు స్కూళ్ల ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పలు స్కూళ్లు విద్యార్థుల నుంచి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, పాఠశాలల్లో ఫైర్‌సేఫ్టీ, గ్రౌండ్, విద్యార్హత లేని బోధన సిబ్బంది, పార్కింగ్ స్థలం లేకుండా పాఠశాలలు నడుపుతున్నారన్నారు. ఇప్పటికైనా పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో దీపక్, రమేశ్ పాల్గొన్నారు.

రాజేంద్రప్రసాద్‌కు నివాళి

జగిత్యాలటౌన్: భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ జయంతిని భారత్ సురక్షా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తహసీల్ చౌరస్తాలో రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఏసీఎస్ రాజు, చిట్ల గంగాధర్, సత్యనారాయణ, కాశీనాథం, గంగాధర్, నరేందుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ చేసింది శూన్యం

మెట్‌పల్లి: కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విమర్శించారు. పట్టణంలో రూ.50 లక్షలతో నిర్మించిన మెప్మా నూతన భవనం,ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్లను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో కేటాయించిన నిధులతో జరిగిన అభివృద్ధి పనులనే తాను ప్రారంభిస్తున్నానని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత వరకు ఒక్క పైసా కూడా మంజూరు చేయలేదన్నారు. అనంతరం మహిళా సంఘాలకు రూ.1.05కోట్ల రుణాల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ రాణవేని సుజాత, కమిషనర్ మోహన్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

కమిషనర్‌పై కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం

మెప్మా భవనం ప్రారంభోత్సవం విషయంలో కమిషనర్ మోహన్‌పై మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సమాఖ్య సభ్యులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని నిలదీశారు. పొరపాటు జరిగిందని, మరోసారి ఇలా జరగకుండా చూస్తానని వారికి నచ్చజెప్పారు.



మెప్మా భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజయ్

దివ్యాంగులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

జగిత్యాల: దివ్యాంగులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని,డీఎల్ఎస్ఏ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి మాట్లాడుతూ.. దివ్యాంగులకు పట్టుదల ఎక్కువన్నారు. అదనపు డీఆర్డీవో మదన్‌మోహన్, జిల్లా సంక్షేమాధికారి బోనగిరి నరేశ్, క్రీడల అభివృద్ధి అధికారి రవి పాల్గొన్నారు.

మల్లాపూర్:దివ్యాంగుల విద్యపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల విద్యాధికారి(ఎంఈవో)దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాఘవపేట ప్రభుత్వ పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు, పండ్లు, బిస్కట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐఈఆర్టీ సురేష్, ప్రముఖ ఫిజియోథెరిపిస్టు శివకుమార్, హెచ్ఎం నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బుగ్గారం: మండలకేంద్రంలో దివ్యాంగులకు ఐఈఆర్పీ సమత ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. జెడ్పీహెచ్ఎస్ ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాస్, సీఆర్పీ పురుషోత్తం, ఎంఐఎస్ రాజేశ్, సీసీవో హరిత పాల్గొన్నారు.



రాయికల్‌లో కేక్ కట్ చేస్తున్న చైర్మన్, దివ్యాంగులు

రాయికల్: పట్టణంలో దివ్యాంగుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, తహసీల్దార్ ఖయ్యూం, ఎస్సై సుదీర్‌రావు దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేశారు.

పెగడపల్లి: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం పెగడపల్లి ప్రభుత్వ పాఠశాలలో దివ్యాంగులకు ఆటలపోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో సులోచన, హెచ్ఎం లలిత, ఐఈఆర్పీ శ్రీలీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులపై కేసులు ఎత్తివేయాలి

జగిత్యాలఅగ్రికల్చర్: రైతు నాయకులు, రైతులపై గత ప్రభుత్వం పెట్టిన కేసులను ఎత్తివేయాలని రాష్ట్ర రైతు ఐక్యవేదిక నాయకుడు పన్నాల తిరుపతి రెడ్డి కోరారు. పోలీసులు నమోదైన కేసు విచారణలో భాగంగా మంగళవారం జగిత్యాల కోర్టుకు హాజరయ్యారు. అధికారంలోకొస్తే రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేస్తామని చెప్పిన రేవంత్ ప్రభుత్వం ఇప్పటికీ నాన్చుడు ధోరణి అవలంబిస్తోందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతోందన్నారు. రైతు నాయకులు గంగారెడ్డి, మల్లయ్య, సాగర్‌రావు, రాంరెడ్డి, గోపాల్, రత్నాకర్ రెడ్డి, శ్యాం సుందర్ పాల్గొన్నారు.

గన్నీ సంచుల కొరత లేకుండా చూడాలి

మెట్‌పల్లి: గన్నీ సంచుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సూచించారు. మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్లను మంగళవారం ఆయన పరిశీలించారు. పలువురు రైతులు గన్నీ సంచుల కొరతతో కొనుగోళ్లలో జాప్యం జరుగుతోందని చైర్మన్ దృష్టికి తీసుకవచ్చారు. దీంతో ఆయన వెంటనే సహకార సంఘం సీఈవో ప్రవీణ్‌కు ఫోన్ చేసి సంచులు పంపాలని కోరారు.

కార్మికులు జాగ్రత్తలు పాటించాలి

ధర్మపురి: చలికాలంలో పారిశుధ్య కార్మికులు జాగ్రత్తలు తీసుకోవాలని డెప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్మికులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి నంది, గాంధీచౌక్‌ల మీదుగా ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రామన్న, వైద్యులు వివేక్, వినయ్, సీహెచ్‌వో శ్రీనివాస్, కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ గంగాధర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు.

పుస్తెమెట్టెలు అందజేత



పుస్తెమెట్టెలు అందిస్తున్న ఎంపీడీవో

కోరుట్ల రూరల్: మండలంలోని చిన్న మెట్‌పల్లి గ్రామానికి చెందిన స్వశక్తి సంఘ సభ్యురాలు కల్లెడ రాధ కూతురు నవిత వివాహానికి పట్టణంలోని ఓంకారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పుస్తెమెట్టెలు అందజేశారు. ఫౌండేషన్ అధినేత తాళ్లపల్లి శేఖర్ గురుజీ–మానస దంపతులు ఐకేపీ కార్యాలయంలో ఎంపీడీవో రామకృష్ణ, ఏపీఎం శంకర్ చేతుల మీదుగా పుస్తెమెట్టెలు అందజేశారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు భారతి, సంధ్య, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

● **పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి**

పెగడపల్లి: పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలు, కావాల్సిన వసతులు, ఓటరు జాబితా తయారీ, వార్డుల వారిగా విభజన తదితర అంశాలపై ఎంపీడీవో వివరించారు.ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే వరకు ఎన్నికల నిర్వహణకు అవసరమగు ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సమావేశంలో ఎంపీవో మహేందర్ పాల్గొన్నారు.


● **మొబైల్ అందజేత**

జగిత్యాలక్రైం: పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ శ్రీనివాస్‌కు చెందిన ఆటోలో ప్రయాణించిన కరీంనగర్‌కు చెందిన అజ్మల్‌ఖాన్ సోమవారం తన ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఆటోలో దొరికిన ఫోన్‌ను శ్రీనివాస్ పట్టణ సీఐ వేణుగోపాల్‌కు అందజేయగా అజ్మల్‌ఖాన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ శ్రీనివాస్‌ను పోలీసులు అభినందించారు.

కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు రానీయొద్దు

ధర్మపురి: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు రానీయొద్దని అదనపు కలెక్టర్ లత అన్నారు. మండలంలోని నేరెల్ల, రాజారం, మగ్గిడి గ్రామాల్లో చేపడుతున్న వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. తహసీల్దార్ కృష్ణ చైతన్య, రైతులు తదితరులున్నారు.

శుభలేఖలో మోదీ ఫొటో



జగిత్యాల: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభిమానాన్ని శుభలేఖల్లో సైతం చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... జగిత్యాల లింగంపేటకు చెందిన రాజమౌళి–అనసూయ దంపతుల కుమారుడు రామకృష్ణాచార్యుల–సుచిత్ర వివాహం ఈనెల 5న జరుగనుండగా శుభలేఖల్లో మోదీ ఫొటోతో ముద్రించి భారత్‌మాతాకీ జై, అఖండ భారత్‌కు జై అంటూ ముద్రించి మోదీపై అభిమానం చాటుకున్నారు.

యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అనిల్

మల్యాల: యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ముత్యంపేట గ్రామానికి చెందిన కొండబత్తిని అనిల్‌ను నియమిస్తూ ఎమ్మెల్యే ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అనిల్‌కు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి, ముత్యం శంకర్ గౌడ్, నేరెళ్ల సతీశ్ రెడ్డి, కొలకాని మారుతి పాల్గొన్నారు.

పాస్టర్స్ అసోసియేషన్ చైర్మన్‌గా జీవరత్నం

జగిత్యాలటౌన్: పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల నియోజకవర్గ చైర్మన్‌గా సీఎస్ఐ చర్చి పాస్టర్ జీవరత్నం ఎన్నికై నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. పట్టణంలోని సీఎస్ఐ కమ్యూనిటీ హాలులో మంగళవారం నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. చైర్మన్‌గా జీవరత్నం, కమిటీ అధ్యక్షుడిగా సెల్వన్, ప్రధాన కార్యదర్శిగా కాళేబు, ఉపాధ్యక్షుడిగా జోసెఫ్, జాయింట్ సెక్రటరీగా రాకేశ్, కోశాధికారిగా సంతోష్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సమూయేలు, కమిటీ సభ్యులుగా అబ్రహం, హనోక్, పౌలు, జోనా, రాజ్‌కుమార్ ఎన్నికైనట్లు నిర్వాహకులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ ప్రతినిధులను అసోసియేషన్ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో వివిధ మండలాల పాస్టర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం

జగిత్యాలరూరల్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని ఎంఈవో గాయత్రి అన్నారు. జగిత్యాల మండలం లక్ష్మీపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన పన్నాల శ్రీనివాస్‌రెడ్డి స్మారకార్థం అతని కుటుంబ సభ్యులు పన్నాల లక్ష్మి, పన్నాల జీవన్‌రెడ్డి–రక్షణ దంపతులు 100 టీషర్ట్‌లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరోజన, విజయ, సుజాత, మల్లీశ్వరి, శ్రీనివాస్, హరికృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

పెగడపల్లి: విద్యార్థులు, చదువుతో పాటు ఆటల్లో రాణించాలని ఎంఈవో సులోచన అన్నారు. మండలంలోని అయితిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బాలాజీ అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవాసమితి ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్య క్రమాలు చేపట్టి విద్యాభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం సురేందర్‌రెడ్డి, సేవాసమితి సభ్యులు ప్రభాకర్, శ్రీనివాస్, వేణుగోపాల్, ఆంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి'

మల్లాపూర్: ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్ల బుచ్చయ్య అన్నారు. మంగళవారం మల్లాపూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మాదిగ, ఉపకులాల నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మాదిగ, ఉపకులాల సంఘాల నాయకులు, ఎంఆర్పీఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఈ నెల 5న ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం నాయకులు పెంటపర్తి అశోక్, ఎర్ర రమేష్, పెద్దిరెడ్డి లక్ష్మణ్, నూతిపెల్లి దామోదర్, నల్ల రాజేశ్వర్, సుద్దాల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు

బుగ్గారం: ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చునని మండల ఏవో అక్షిత అన్నారు. మండలంలో ఆయిల్‌పామ్ సాగుచేసే రైతులతో మంగళవారం శెకల్లలోని రైతువేదికలో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయిల్‌పామ్ సాగుపై,మార్కెటింగ్ సౌకర్యాలపై, ధరలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈవోలు శ్రీనివాస్,నవీద్, ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ రమణ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రైవేట్ అంబులెన్సుల పార్కింగ్

మెట్‌పల్లి: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రైవేట్ అంబులెన్సులను పార్కింగ్ చేస్తున్నారు. దీనివల్ల ఆస్పత్రికి వచ్చేవారు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై హాస్పిటల్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ సాజిద్ అహ్మద్‌ను వివరణ కోరగా, అంబులెన్సులను ఆస్పత్రిలో పార్కింగ్ చేయవద్దని వాహనాల యజమానులకు సూచించామన్నారు. కానీ, వారు ఆయన సూచనలు పట్టించుకోకుండా పార్కింగ్ చేస్తున్నారు.



ప్రభుత్వ ఆస్పత్రిలో పార్కింగ్ చేసిన అంబులెన్స్‌లు

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం కండ్లపల్లిలో వీధుల వెంట ఉన్న విద్యుత్ లైన్లు పూర్తిగా కింది ఉండడంతో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా మారాయి. గ్రామంలోని విద్యుత్ లైన్ల కింది నుండి భారీ వాహనాలు వెళ్తే వైర్లు వాహనాలకు తగులుతున్నాయి. గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాల ఎత్తును పెంచి విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శ్రీనివాస్,ట్రాన్స్‌కో ఏఈ,బీర్‌పూర్ మండలం, సెల్ నంబర్: 7901678209

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

శ్రీకాంతాచారికి నివాళి

ఇబ్రహీంపట్నం: తెలంగాణ రాష్ట్రం కోసం అమరుడైన శ్రీకాంతాచారి సేవలు మర్చిపోలేమని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఇబ్రహీంపట్నంలో ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, నాయకులు సుమన్, ఎలాల దశరథ్‌రెడ్డి, కంటం రమేశ్ పాల్గొన్నారు.

జగిత్యాల: శ్రీకాంతాచారి వర్ధంతిని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు జువ్వాజి శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, రాజు, ప్రేమ్‌కుమార్, లింగారెడ్డి పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని పోతారం, కథలాపూర్ గ్రామాల్లో మంగళవారం శ్రీకాంత్‌చారి వర్ధంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్‌పర్సన్ పులి శిరీషా, కార్యదర్శి శేఖర్, నాయకులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే

వెల్గటూర్ : తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా ఎండపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎండపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.

మేడిపల్లి: శ్రీకాంతా చారి వర్ధంతి సందర్భంగా మంగళవారం వెంకటరావుపేట గ్రామంలో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో జీర్ఫ్స్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్, బంగారు దీపక్ నాయకులు పాల్గొన్నారు.

'మాలలను మనువాదులు అనడం సరికాదు'

కోరుట్ల: మాలలను మనువాదులు అని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అనడం సరికాదని అంబేద్కర్ మాల సంఘ నాయకులు అన్నారు. పట్టణంలో మంగళవారం మాట్లాడారు. మనువాదుల పార్టీలతో చేతులు కలిపిన మందకృష్ణ మళ్లీ మనువాదులు అనటం ఎంత వరకు సమంజసమన్నారు. తన స్వార్థ ప్రయోజనాల కోసం గత 30 ఏళ్లుగా మాదిగలను పావులుగా వాడుకుంటున్నాడని విమర్శించారు. వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఎస్సీ, ఉప కులాలు ఒకటిగా ఉంటూ మనువాద పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బలిజ రాజరెడ్డి, ఉయ్యాల శోభన్, మురళి, భూపెల్లి నరేష్, కండ్లె నరేష్,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

● **ప్రభుత్వ పథకాలపై కళాకారుల అవగాహన**

ధర్మపురి: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో మండలంలోని తిమ్మాపూర్, రాజారం, దొంతాపూర్ గ్రామాల్లో మంగళవారం అవగాహన కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం పాలన పూర్తయిన సందర్భంగా ఆట పాటల రూపంలో వివరించారు. కార్యక్రమంలో కళాకారులు మహిపాల్, పలిగిరి రాజేందర్, ప్రవీణ్, అశోక్, రాజేశ్వరి, రమ్య, రమేశ్, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

● **బాధితుడికి ఆర్థికసాయం**

పెగడపల్లి: మండలంలోని దీకొండకు చెందిన గోపులాపురం గోపాల్ అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. బాధితుడి ఆర్థిక పరిస్థితిని గమనించిన స్థానిక నాయకులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే రూ. 11 వేలు నగదును సమకూర్చగా, నగదును మంగళవారం బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాములుగౌడ్, నాయకులు తిరుపతి, శంకరయ్య, సతీశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● **ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం**

మెట్‌పల్లి: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించారు. రెండేళ్లుగా మూడు నెలలు దాతల సహకారంతో మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈసారి కూడా పలువురు దాతలు ముందుకు రావడంతో ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. మెరుగైన ఫలితాల కోసం విద్యార్థులకు అదనపు తరగతులు, మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

● **నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత**

సారంగాపూర్: బీర్‌పూర్ మండలంలోని బీర్‌పూర్, కొల్వాయి, మంగేళ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

● **నేడు ఏఎంసీ పాలకవర్గం సమావేశం**

కథలాపూర్: మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి తెలిపారు. సభ్యులు ఉదయం 10 గంటలకు హాజరుకావాలని కోరారు.

● **రేపు బేస్‌బాల్ జట్ల ఎంపిక పోటీలు**

జగిత్యాల: జిల్లా బేస్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 5న జగిత్యాలలోని స్వామి వివేకానంద స్టేడియంలో జిల్లాస్థాయి సీనియర్ పురుషులు/మహిళల జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా బేస్‌బాల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అమర్‌నాథ్‌రెడ్డి, కొప్పుల గంగాధర్ తెలిపారు. జిల్లాస్థాయిలో రాణించిన వారిని ఎంపిక చేస్తామని, ఆసక్తి గల వారు 73062 24589 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

● **దరఖాస్తులు ఆహ్వానం**

కోరుట్ల రూరల్: మండలంలోని కల్లూరు శివారులో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంగ్లిష్ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కేజీబీవీ ప్రత్యేక అధికారి కే.సుమలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాలిక పద్ధతితో పనిచేసేందుకు ఎంఏ పీజీ ఇంగ్లిష్, బీఈడీలో ఇంగ్లిష్ మెథడాలజీ అర్హత ఉండాలన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 4 నుంచి 6వ తేదీ వరకు కల్లూర్ కేజీబీవీలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

● **పీజీటీ సోషల్ పోస్టుకు..**

ధర్మపురి: మండలంలోని మగ్గిడి సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ఖాళీగా ఉన్న పీజీటీ సోషల్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, బీఈడీ పూర్తి చేసిన ఆసక్తి గల అభ్యర్థులు బుధవారం తగిన సర్టిఫికెట్లతో మగ్గిడి గురుకుల పాఠశాలకు రావాలని పేర్కొన్నారు.